# సీతారాముల కళ్యాణం చూతము రారండి



విద్యుత్ దీప అలంకరణలతో ముస్తాబైన ఆలయాలు



**విశాఖ తూర్పు,పెన్ పవర్, మార్చి 26:** శ్రీ సీతారాముల కళ్యాణం కనులారా చూచి తరించిన కలుగు వేయి శుభములు. సీతారాముల కల్యాణానికి ఆలయాలు ప్రధాన రహదారులు విద్యుత్ అలంకరణలతో నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు, తూర్పు నియోజకవర్గం తోటగరువు శ్రీ మురళీకృష్ణ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈస్ట్ ద్వారక శ్రీకృష్ణ ఆలయంలో స్వామివారి కల్యాణానికి సర్వం సిద్ధం చేశారు. ఆరిలోవ 13వ వార్డు ఎర్నిదుర్గా నగర్ సేవా సంఘం ఆధ్వర్యంలో రామాలయంలో శ్రీ సీతారాముల కల్యాణానికి తగిన ఏర్పాట్లు చేశారు కళ్యాణ అనంతరం యువ చైతన్య యూత్ యంగ్ బాయ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. సీతారాముల కల్యాణానికి భక్తులు తరలివచ్చి జరిగే కార్యక్రమాలను జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ప్రజల ముంగిటకే వైద్య సేవలు





- మారుమూల గ్రామాలకు 'మీ ఇంటికి మీ డాక్టర్' అంబులెన్సు సేవలు
- జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ప్రారంభం

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు, మార్చి 26:** మారుమూల గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కలెక్టరేట్‌లో గురువారం "మీ ఇంటికి మీ డాక్టర్" ప్రాజెక్ట్‌లో భాగంగా నూతనంగా మంజూరైన అంబులెన్స్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు చేరుకోలేని గ్రామీణ, గిరిజన ప్రాంతాల ప్రజలకు ఈ ప్రాజెక్ట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ అంబులెన్స్ ద్వారా వైద్యులు నేరుగా ప్రజల ఇళ్లకు వెళ్లి చికిత్స అందిస్తారని చెప్పారు. అంబులెన్స్‌లో ప్రాథమిక చికిత్సకు అవసరమైన మందులు, ఆధునిక పరికరాలు ఉండడంతో పాటు డాక్టర్, నర్సులు, అనుభవజ్ఞులైన సిబ్బంది అందుబాటులో ఉంటారని వివరించారు.ప్రాజెక్ట్ పనితీరును జిల్లా వైద్యాధికారి నిరంతరం పర్యవేక్షిస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వైద్య రంగంలో చేపడుతున్న ఈ వినూత్న కార్యక్రమాలు మాతృ మరణాల రేటు తగ్గించడంలో సహాయపడటంతో పాటు పేదలకు ఆర్థిక భారం లేకుండా వైద్యం అందించేలా చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సుమారు రూ.1.20 కోట్ల వ్యయంతో ఈ మొబైల్ మెడికల్ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సేవలను బలోపేతం చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ (ఇన్‌చార్జి), ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి, రెడ్ క్రాస్ చైర్మన్ తిరుమని శ్రీపూజ, ట్రైనీ కలెక్టర్ కె. సాహిత్, జిల్లా వైద్య శాఖాధికారి కృష్ణమూర్తి నాయక్, రాష్ట్ర మెడికల్ బోర్డు సభ్యుడు టీ. నర్సింగరావు, డిఆర్‌ఓ అంబేద్కర్, రెడ్ క్రాస్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం ఆలయంలో కళ్యాణ మహోత్సవం సందడి



సింహగిరి క్షేత్రంలో అంకురార్పణ
భక్తుల నుంచి ముత్యాల విరాళాల వెల్లువ

**సింహాచలం, పెన్ పవర్, మార్చి 26 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మార్చి 29న జరగనున్న వార్షిక కళ్యాణ మహోత్సవానికి అంకురార్పణ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారి సేవలో భాగంగా భక్తులు భారీగా ముత్యాలను సమర్పించడం విశేషం. స్వామివారి కళ్యాణోత్సవంలో తలంబ్రాల కోసం ఉపయోగించేందుకు భక్తులు మొత్తం 8 కిలోల 385 గ్రాముల మేలిరకపు ముత్యాలను అందజేశారు. లోకక్షేమం కోసం నిర్వహించే ఈ దివ్యోత్సవంలో పాల్గొనడం తమ అదృష్టంగా భావిస్తూ దాతలు ఈ విరాళాలను సమర్పించారు. ఈ మహోత్సవానికి తమ వంతు భక్తిని చాటుకున్న దాతలు విజయలక్ష్మి డైమండ్స్, విశాఖపట్నం 5 కిలోలు, బోఖం శ్రీనివాస్ 2 కిలోలు, స్వర్ణ జ్యువెలరీస్, గోపాలపట్నం బాబు, బాలాజీ, సునీల్ 1కిలో..డాక్టర్ వి.సుదర్శన్ రావు 300 గ్రాములు, ఎన్.సోమేష్ 50 గ్రాములు, ఎన్.దేముడు 35 గ్రాములు, విశాఖపట్నానికి చెందిన ఈ దాతృ కుటుంబాలు తమ భక్తి ప్రపత్తులను చాటుతూ ఈ అమూల్యమైన ముత్యాలను సమర్పించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణాధికారి కె. వెంకటేశ్వరరావు ఈ ముత్యాలను స్వీకరించారు. వీటిని స్వామివారి కళ్యాణ మహోత్సవంలో వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రోచ్చారణలతో దాతలను ఆశీర్వదించగా, ఆలయ అధికారులు శేషవస్త్రాలతో సత్కరించి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ భక్తుల సేవాభావం అభినందనీయమని, స్వామివారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. మార్చి 29న జరగనున్న ఈ వైభవోపేత కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు ప్రత్యక్షంగా వీక్షించాలని ఆహ్వానించారు. సింహాచలం క్షేత్రంలో జరుగుతున్న ఈ దివ్యోత్సవం భక్తి, సంప్రదాయం, ఆధ్యాత్మికతల సమ్మేళనంగా నిలుస్తూ, వేలాది మంది భక్తులను ఆకర్షించనుంది.

# సింహాచలం చందనోత్సవ ఏర్పాట్లపై ఉన్నతాధికారుల సమీక్ష

జిల్లా కలెక్టర్ మరియు నగర పోలీస్ కమిషనర్ పర్యవేక్షణ





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 26 :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, సింహాచలంలో ఏప్రిల్ 20న అత్యంత వైభవంగా జరగనున్న చందనోత్సవం (నిజరూప దర్శనం) సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందీర ప్రసాద్ మరియు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత బాగ్చి అధికారులకు ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం ఆలయ ఈఓ జె. వెంకటరావుతో కలిసి కలెక్టర్, సీపీ, జివిఎంసి కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. భక్తుల రద్దీని క్రమబద్ధీకరించే మార్గాలు, క్యూలైన్ల వ్యవస్థను సమగ్రంగా పరిశీలించారు. టికెట్ క్యూలైన్లకు స్పష్టమైన మార్గదర్శకాలు రూ.1500, రూ.1000, రూ.300 టికెట్ క్యూలైన్లు ఎక్కడ ప్రారంభమవుతాయి, భక్తులు ఏ మార్గం ద్వారా వెళ్లాలి అన్న విషయాల్లో స్పష్టత కోసం ముందుగానే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉచిత దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు, ఉచిత దర్శనం కోసం వచ్చే భక్తులకు రెండు ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఈఓ తెలిపారు. భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం క్యూలైన్ల వెంట తాగునీరు, వాష్‌రూమ్స్, అత్యవసర గేట్లు, హోల్డింగ్ ఏరియాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. వేచి ఉండే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.

నార్త్ రాజగోపురం నుంచి అన్నదాన భవన్ వరకు మార్గాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్, భద్రతా చర్యలు మరింత బలోపేతం చేయాలని అధికారులకు ఆదేశించారు. కొండపై బస్ కాంప్లెక్స్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి రద్దీ నియంత్రణ చేపట్టాలని సూచించారు. పార్కింగ్ పరిమితిని దృష్టిలో ఉంచుకుని కేవలం 120 కార్లకే అనుమతి ఇవ్వాలని, వాటికి క్యూఆర్ కోడ్ ఆధారిత పాసులు జారీ చేయాలని నిర్ణయించారు. వేడుక మొత్తం పారదర్శకంగా, సురక్షితంగా జరిగేలా అన్ని క్యూలైన్లు, కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వాటి పర్యవేక్షణకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యటన అనంతరం కలెక్టర్, సీపీ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ జల్లేపల్లి వెంకటరావు వారికి స్వాగతం పలికారు. కప్పస్తంభాన్ని ఆలింగనం చేసిన అనంతరం దర్శనం చేసుకుని, వేద పండితుల నుండి ఆశీర్వచనం స్వీకరించారు. అనంతరం స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు. ఈ సమీక్ష కార్యక్రమంలో దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. చందనోత్సవం సందర్భంగా భారీగా వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన దర్శనాన్ని కల్పించేందుకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపడుతోంది.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## చీపురుపల్లిలో దాహం కేకలు.

# పట్టించుకోని పాలకులు అధికారులు..



**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 26. ..** చీపురుపల్లి పట్టణంలో గత 15 రోజులుగా త్రాగునీటి కష్టాలను ప్రజలు ఎదుర్కొంటున్నప్పటికీ పాలకులు గాని సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పట్టణ పరిధిలో సుమారు 6000 నీటి కొళాయి కనెక్షన్లు ఉన్నప్పటికీ రోజు తప్పించి రోజు నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదంటూ పలు వాపోతున్నారు. సంకిలి ప్రాజెక్టు పరిధి నుండి నిత్యం జరగవలసిన నీటి సరఫరా అంతరాయం కలుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు కనీస చర్యలు ఎందుకు చేపట్టడం లేదంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో నిత్యం నీటి సరఫరా జరిగేదని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత నీటి సరఫరా లో అలసత్వాలను కనీసం పాలకులు గుర్తించడం లేదంటూ పలువురు విమర్శిస్తున్నారు. సంకిలి ప్రాజెక్ట్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా త్రాగునీటి కష్టాలను ఎదుర్కొంటున్నమంటూ పలువురు వాపోతున్నారు. వారంలో కనీసం రెండు రోజులైనా తాగునీటిని సరఫరా చేయకపోవడంతో త్రాగునీటి కష్టాలను ఎదుర్కొంటున్నమంటూ స్థానికంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గరివిడి మండలం గెడ్డపువలస నుండి సర్ఫేస్ జరుగుతున్న నీరు కూడా అరకురగా జరుగుతుండడంతో త్రాగునీటి కష్టాలను ఎదుర్కొంటున్నమంటూ పలురు ఆపోతున్నారు. అసలే వేసవి కావడంతో త్రాగునీటిని ఎవరిని ఆశ్రయించాలో తెలియక స్థానికంగా పలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే పలుమార్లు మండల సర్వసభ్య సమావేశాలతో పాటు అనేక సందర్భాలలో ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ సంకిలి ప్రాజెక్ట్ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదంటూ పలు ఆరోపిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే చీపురుపల్లి పట్టణంలోని ఖాళీ బిందెలతో అధికార పార్టీ నాయకుల పర్యటనలో నిరసనలు చేపడతామంటూ పలువురు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు చీపురుపల్లి పట్టణ పరిధిలో నెలకొన్న త్రాగునీటి కష్టాలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

# గిరిజన సహకార సంస్థ (జిసిసి) కాఫీ గింజలను కొనుగోలు చేయకపోతే ఐటీడీఏ ముందు వంటావార్పు కార్యక్రమంతో నిరసన తలపెడతాం.





**కాఫీ రైతుల సంఘం, ఆదివాసి గిరిజన సంఘం హెచ్చరిక.**

**చింతపల్లి పెన్ పవర్ మార్చ్ 26.**గిరిజన సహకార సంస్థ కాఫీ గింజలను తక్షణమే కొనుగోలు చేయకపోతే పాడేరు ఐటిడిఏ ముందు కాఫీ బస్తాలతో సహా తరలివచ్చి కాఫీ ని కొనుగోలు చేసేంతవరకు ఐటీడీఏ ముందే వంటావార్పు చేసి నిరసన తెలియజేస్తామని కాఫీ రైతుల సంఘం ఆదివాసీ గిరిజన సంఘం హెచ్చరించింది. గురువారం జిసిసి చింతపల్లి డివిజనల్ కార్యాలయంలో కాఫీ రైతులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిసిసి డివిజనల్ మేనేజర్ కు వినతి పత్రం అందించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ శంకర్రావుకు వినతిపత్రం అందించారు. అనంతరం గిరిజన సంఘం గౌరవ అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో కాఫీ రైతుల వద్ద నుంచి కాఫీ కొనుగోలు చేస్తామని జిసిసి చెప్పిందని దళారీ వ్యవస్థ నుంచి కాఫీ రైతులను అరికడతామని ఇంటింటికి తిరిగి చెప్పిన జిసిసి అధికారులు ఇప్పటికీ రెండు నెలలు ఎవరి కావస్తున్న కాఫీను కొనుగోలు చేయకపోవడం బాధాకరమన్నారు. కాఫీ గింజలను కొనుగోలు చేస్తామని ఖాళీ గోని సంచులను సైతం ఇచ్చి, కాఫీ నింపిన బస్తాలను నేటికీ పట్టుకు వెళ్లలేదని అన్నారు. కాఫీ రైతుల దగ్గర ఉన్న ప్రతి గింజ కొనుగోలు చేయకపోతే కాఫీ రైతులు దగ్గర ఉన్న కాఫీ నిలువలతో సహా ఐటిడిఏ పిఓ ఆఫీసు ముందు తీసుకువచ్చి వంటావార్పు కార్యక్రమంతో నిరసన చేపడుతామని హెచ్చరించారు. జిసిసి చింతపల్లి జికె వీధి కొయ్యూరు మండలాలలో 490 మెట్రిక్ టన్నుల లక్ష్యంగా పెట్టుకుందని ప్రస్తుతానికి 326.692 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారని ఇంకా 163.38 మెట్రిక్ టన్నులు జిసిసి లక్ష్యానికి చేరువ కాలేదని తెలిపారు. ఇలా చేయడం కాఫీ రైతులను మోసం చేయడం కాదా అని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం శు భకార్యాలు నూతన గృహాలు కట్టుకునే అవకాశం ఉందందున కాఫీ రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు. బయట దళారులకు అమ్ముకోకుండా జిసిసి అధికారులు అడ్డుపడ్డారని ప్రస్తుతం కాఫీ రైతులు ఏమి చేయాలో దిక్కు తోచని అయోమయ పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. కాఫీ ఎఫెక్స్ కమిటీ చైర్మన్ గా ఐటిడిఏ పీవో ఉన్నప్పటికీ స్వతహాగా నిర్ణయం తీసుకునే పరిస్థితి లేదని ఆయన ఎద్దేవా చేశారు. కాఫీ గింజలను ఐటిడిఏ జిసిసి కొనుగోలు చేయలేనప్పుడు ఎందుకు మాట ఇచ్చారని కాఫీ రైతులకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిసిసి చైర్మన్ ఎందుకు నోరు విప్పడం లేదని అన్నారు. అల్లూరు జిల్లా ఏజెన్సీలో పడిన ఆర్గానిక్ కాఫీకి ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉన్నప్పటికీ ధరలు పతనం అవుతున్నప్పుడు జిసిసి ఎందుకు కొనుగోలు చేయలేదని ప్రశ్నించారు. గిరిజన ప్రాంతంలో కాఫీ పంటనే ఆధారం చేసుకుని ఆదిమగిరిజనులు బ్రతుకుతున్నారని వారికి అన్యాయం జరిగితే సహించబోమన్నారు. ఈ నెల ఆఖరిలోగా కాఫీ గింజలను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయకపోతే ఏప్రిల్ మొదటి వారంలో కాఫీ బస్తాలతో సహా ఐటీడీఏ ముందుకు తీసుకువచ్చి కాఫీ రైతులతో వంటావార్పు నిర్వహించి కొనుగోలు చేసేంతవరకు అక్కడే ఉంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్, ఎంపీటీసీ సిగ్గే, ఎంపీటీసీ రమణమూర్తి, కాఫీ రైతులు ఎస్ నెహ్రూ, ఎస్ చిన్నబ్బాయి, ఎస్ రాజేష్, బాలకృష్ణ, చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## బొంతువలస ఘాటీలో వ్యాన్ బోల్తా



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 26**:మండలంలోని పెదవలస పంచాయతీ బొంతువలస ఘాటీలో నేషనల్ హైవే నిర్మాణం చేపడుతున్న ట్రిప్పర్ లారీలకు వినియోగించే పూలింగ్ ఆయిల్ వ్యాను రాజమండ్రి నుంచి వస్తూ అదుపుతప్పి తిరగబడింది. సుమారు వ్యాన్ పై మూడు పెద్ద ట్యాంకులతో పూలింగ్ ఆయిల్ సుమారు 600 లీటర్ల పైబడి ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ కి స్వల్ప గాయాలు కాగా మరొకరికి ఏమి కాలేదని బొంతువలస గ్రామస్తులు తెలిపారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న నేషనల్ హైవే సిబ్బంది హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకొని జెసిబి తో తిరగబడిన వాహనాన్ని క్లియర్ చేసి మరమ్మత్తులకు తరలించారు.

## సుజనకోట మత్స్యగెడ్డలో ఎన్డిఆర్ఎఫ్ మాక్ డ్రిల్

- ఎన్డిఆర్ఎఫ్ మాక్ డ్రిల్ విన్యాసాల్లో పాల్గొన్న జెడ్పీ చైర్పర్సన్, టిడిపి మండల అధ్యక్షురాలు, వివిధ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 26:**అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలం సుజనకోట పంచాయతీ సుజనకోటలో జాతీయ విపత్తు ప్రతి స్పందన దళం ఎన్డీఆర్ఎఫ్ నిర్వహించిన మాక్ డ్రీల్ విన్యాసాలు ఘనంగా జరిగాయి. ఈ మాక్ డ్రిల్ లో 25 మంది ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం మత్స్యగెడ్డలో వరదలు వచ్చే సమయాల్లో ప్రజలు భయాందోళనలకు గురికాకుండా ఉండటం, సొంత ప్రాణాలను ఎలా రక్షించుకోవాలి మరియు ఇతరులకు ఎలా సహాయపడాలనే అంశాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఎన్డిఆర్ఎఫ్ ప్రదర్శించిన విన్యాసాలో గెడ్డలో బోటు తిరగబడినప్పుడు నీటిలో మునిగిపోతున్న వారిని లైఫ్ జాకెట్లు, బోట్ల సహాయంతో ఎలా రక్షించాలి. వరద నీటిలో చిక్కుకున్న వారిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చడం ఎలా! గుండెపోటు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉన్న వారికి వెంటనే సిపిఆర్ వంటి ప్రాథమిక చికిత్స చేయడం ఎలా అనేదానిపై అవగాహన కల్పిస్తూ.. రెస్క్యూ ఆపరేషన్‌లో ఉపయోగించే అత్యాధునిక పరికరాలను కూడ వారు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లాల చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ముంచంగిపుట్టు మండలం టీడీపీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య, స్థానిక సర్పంచ్ వెంగడ రమేష్, కూటమి నాయకులు శ్రవణ్ కుమార్, కొంతేరి జాగత్రాయ్, చైర్మన్ బాబుజి, శాస్త్రి బాబు, బలరాం, నిలకంఠం పాత్రో తో పాటు ముంచంగిపుట్టు మండల అభివృద్ధి అధికారి కె ధర్మారావు, తహసిల్దార్ భాస్కర్ అప్పారావు, స్థానిక ఎస్సై పి నానీ, వివిధ శాఖల అధికారులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫిషింగ్ హార్బర్‌లో తాగునీటి సంక్షోభం

- భద్రతా లోపాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి: జానకిరామ్ వాసుపల్లి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 26 :**విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌లో నెలకొన్న తాగునీటి కొరత మరియు భద్రతా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఈస్ట్ కోస్ట్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఓనర్స్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షులు నీరు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యల పరిష్కారం కోసం జానకి రామ్ వాసుపల్లి పలు సూచనలు చేశారు. దెబ్బ తిన్న నీటి ట్యాంకులు, పైప్‌లైన్లను వెంటనే మర మ్మతు చేయాలని, తాగునీటి సరఫరా వ్యవస్థ ను పూర్తిగా శుభ్రపరచి పునరుద్ధరిం చాలని సూచించారు. అదేవిధంగా 11వ జెట్టీ వరకు అదనంగా ఆరు నీటి ట్యాంకులు ఏర్పాటు చేసి, హార్బర్ మొత్తం ప్రాంతానికి 24 గంటలూ తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక చేపల వేట నిషేధ కాలం సమీపిస్తున్న నేపథ్యంలో హార్బర్‌లో భద్రతా సమస్యలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. సీసీ కెమెరాలు సరిగా పని చేయకపో వడం వల్ల దొంగతనాలు, దోపిడీలు పెరిగాయని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేరస్తులను గుర్తించడం కష్టమవుతోందని చెప్పారు. భద్రత బలోపేతం కోసం హార్బర్‌లో ఉన్న అన్ని సీసీ కెమెరాలను వెంటనే మర మ్మతు చేసి పనిచేసేలా చేయాలని, నిషేధ కాలంలో అదనపు భద్రతా చర్యలు చేపట్టి దొంగతనాలు అరికట్టాలని వాసుపల్లి డిమాండ్ చేశారు.

ఈ రెండు ప్రధాన సమస్యలు మత్స్యకారుల ఆరోగ్యం, భద్రత, జీవనాధారంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు తీసుకుని సమస్య లను పరిష్కరించాలని సంబంధిత అధికారుల ను కోరారు.

## బస్సు షెల్టర్ ప్రారంభించిన జిల్లా చైర్పర్సన్ సుభద్ర



- మండల ప్రజలు నూతన బస్సు షెల్టర్ ను సద్వినియోగం చేసుకోవాలి.
- ఉమ్మడి జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 26.**ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల నాలుగు రోడ్ల కూడలి వైఎస్ఆర్ విగ్రహం వద్ద నూతన బస్సు షెల్టర్ జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒకప్పుడు ముంచంగిపుట్టులో పని చేసేందుకు ఉద్యోగులు ఎవరూ రావడానికి ఇష్ట పడేవారు కాదని నేడు ఇక్కడికి రావడానికి ఆసక్తి చూపుతున్నారని ఆమె అన్నారు. రూ.6.50 లక్షలతో బస్ షెల్టర్ నిర్మాణం చేసేందుకు అనేక ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. ఎంతో కాలంగా ప్రజలు ఇక్కడ బస్సు షెల్టర్ కావాలని కోరుకున్నా సరే నిర్మాణం చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఆ కల ఇప్పటివరకు నెరవేరలేదన్నారు. బస్సులు ఆపే స్థలంలో బస్సు షెల్టర్ లేక ఎన్నాళ్లు ముంచంగిపుట్టు ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఇక నుంచి ఆ సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. ఇక్కడ స్థలం ఇచ్చేందుకు యజమానులు అంగీకరించినా సరే చాలా మంది నుంచి ఒత్తిల్లు ఎదుర్కొని వాటన్నిటినీ అధిగమించి మరి బస్ షెల్టర్ నిర్మాణం చేయడం జరిగిందన్నారు. దుడుమలో మరో బస్సు షెల్టర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని త్వరలో అది కూడా శంకుస్థాపన చేయబోతున్నట్లు చెప్పారు. తన పదవీకాలం మరో ఐదు నెలలు ఉండబోతుందని ఈ ఐదు నెలల కాలంలో ఉమ్మడి విశాఖ జిల్లాలో అనేక ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నామని చెప్పారు. ప్రతిరోజు ఏదోక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం నూతనంగా ప్రారంభించడమే పనిగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. దానిలో భాగంగానే ముంచంగిపుట్టు మండల కేంద్రంలో నిర్మించిన పార్కు ఇతర రహదారులు వంటివి ప్రారంభోత్సవలకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, వైసీపీ మండల అధ్యక్షులు పద్మారావు, జేసీస్ కో ఆర్డినేటర్ జగబంధు, సర్పంచులు నొబీనా, నోయినా, భాగ్యవతి, పూలమెత్తి, బంగారమ్మ, పోర్తిమ, రాజమ్మ, వసంత, ముక్తమ్మ, పార్వతి, మిల్కీ, రత్న, నర్సింగరావు, వెంగడ రమేష్, బాబురావు, నీలకంఠం, గంగాధర్ ఏం డి సులేమాన్ మండల ప్రధాన కార్యదర్శి ముఖి రాంప్రసాద్, సన్యాసి రావు, నాయకులు బుద్ధ, రాజారావు, తిరుపతి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాలో గిరిజన పాఠశాలల్లో నాణ్యమైన విద్యపై ప్రత్యేక దృష్టి



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్, మార్చి 26:** జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పీఓ తిరుమని శ్రీ పూజ గిరిజన పాఠశాలల్లో విద్యను మెరుగుపరచడం, సమస్యలను త్వరగా పరిష్కరించడం, విద్యార్థులకు సానుకూల వాతావరణం కల్పించడం కోసం ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. గురువారం పాడేరు ఐటిడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో, జిల్లా అధికారులు, ప్రధానోపాధ్యాయులు, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో గిరిజన పాఠశాలల్లో విద్య, హాస్టల్, కిచెన్ గార్డెన్, మధ్యాహ్న భోజనం మరియు ఇతర మౌలిక సదుపాయాల సమగ్ర సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ పలు సూచనలు చేశారు, ఇంటిగ్రేటెడ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ ద్వారా వచ్చిన ఫీడ్‌బ్యాక్ ద్వారా తల్లిదండ్రులు, విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడం జరుగుతోంది. ఎక్కువ సమస్యలు ఉపాధ్యాయుల హాజరు, మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనం వంటి అంశాలకు సంబంధించినవి అని ఆమె వివరించారు. సమస్యల మూల కారణాలను గుర్తించి, వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. అదనంగా, పాఠశాలలలో కిచెన్ గార్డెన్ శుభ్రంగా ఉంచడం, తడి చెత్తను ఎరువుగా ఉపయోగించడం, పొడి చెత్తను సరిగా పారిచేయడం వంటి సూచనలు కూడా జారీ అయ్యాయి. సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చూపిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. జిల్లా సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు ఈ సమావేశంలో పాల్గొని, సమగ్ర పాఠశాల నిర్వహణ, విద్యా పురోగతి, విద్యార్థుల సౌకర్యాలపై దృష్టి సారించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డిడి పి.బి.కె పరిమళ తదితరులు పాల్గొన్నారు.




## భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణం ముహూర్తపురాట



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 26:** జీకే వీధి మండలం దారకొండ కోలనీలో గురువారం శ్రీరామనవమి సందర్భంగా గ్రామస్తులు భక్తి శ్రద్దలతో శ్రీ సీతారాముల కళ్యాణం ముహూర్తపు రాటను నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం మరియు శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక నిధుల సహాయంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ సీతారాముల దేవాలయంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. మూడవ వార్షికోత్సవ సందర్భంగా దేవాలయం కమిటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామస్థులందరినీ పాల్గొనమని ఆహ్వానించింది. శ్రీ సీతారాముల కళ్యాణం శుక్రవారం ఉదయం 11:30 గంటలకు జరగనుంది. భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించేందుకు హాజరు కావాలని దేవాలయం కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో దేవాలయం కమిటీ అధ్యక్షుడు సుంకరి దార ప్రసాద్, సభ్యులు తగ్గి రాజారావు, చిన్నారావు సుంకరి, విష్ణుమూర్తి, గడుతూరి, గిరి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## 66 వార్డ్ లో ప్రజలకు మౌళిక సదుపాయలకై చర్యలు



**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 26** మహా విశాఖ నగర పాలక సంస్థ 66 వార్డులో మరుగున పడిపోయిన రోడ్లు, కాలవలు పునర్నిర్మాణం కూటమి ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది . కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుగుతున్న పనులు 80 శాతం పైనే పూర్తియిందని , 20 నెలల్లో, ఇంకను బ్యాలెన్స్ ఉన్న పనులని, సీతారాం నగర్, కైలాష్ నగర్ దుర్గాదేవి ఆలయం దగ్గర రెండు బ్రిడ్జిలు ,ప్రధాన కాలువ పనులు శర వేగంగా జరుగుచున్నవి, అభివృద్ధితో పాటు సంక్షేమంతో పాటు యువత భవిష్యత్తుతో పాటు ప్రజలకి భద్రత భరోసా ఇచ్చే నాయకుడు పల్లా అని కితాబునిచ్చారు , 66వ వార్డు అధ్యక్షుడి పల్లా ఆశీస్సులతో పనులు పూర్తి చేస్తున్నందుకు వార్డు కార్యవర్గానికి గౌరవం దక్కుతున్నందని , బాల చెరువు రోడ్డు ఎక్స్టెన్షన్ తో పాటు డ్రైన్ సిస్టం, లెఫ్ట్ రైటులో ఉన్న రోడ్లు ని పూర్తి చేయగలుగుతున్నాం అని గోమాడ అన్నారు . రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఎంఎల్ఏ పల్లా శ్రీనివాసరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .

